క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దొంతం ఇంద్రసేనారెడ్డి గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గుత్తా అమిత్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి ఉన్నారు.

గట్టుప్పల్‌లో మేడే వేడుకలు

చండూరు: గట్టుప్పల్ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో గురువారం మేడే వేడుకలు నిర్వహించారు. 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ముత్తయ్య, జిల్లా అదనపు కార్యదర్శి టి.శ్రీనివాసులు, డివిజన్ జాయింట్ కార్యదర్శి అయూబ్ పాష, బొల్లేపల్లి కుమార్, గంట గిరి, యాదయ్య, బి.మహేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పిస్తా



ప్రచారం చేస్తున్న అభ్యర్థి చొల్లేటి ప్రభాకర్

నల్లగొండ టౌన్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తనను అధిక మెజార్టీతో గెలిపిస్తే నిరుద్యోగ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి, రిటైర్డు ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చట్ట సభలకు మేధావులను పంపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, అప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించ బడుతుందన్నారు. నోటుకు, మద్యానికి అమ్ముడుపోకుండా టెలిఫోన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

మట్టి తవ్వకాలపై ఫిర్యాదు

సాక్షి ఎఫెక్ట్..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని సోమరాజు చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలపై గురువారం సాక్షి దినపత్రికలో ఇష్టానుసారంగా చెరువు మట్టి తవ్వకం అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండా చెరువులో అక్రమంగా తవ్వకాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తిప్పర్తి తహసీల్దార్, ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్లు ఇరిగేషన్ ఏఈఈ శివరామ్ తెలిపారు.

సరుకులు అందజేత



సరుకులు అందజేస్తున్న కోడి శ్రీనివాసులు

చండూరు: గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను గురువారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల ఆవరణలో అందజేశారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, కృష్ణారెడ్డి, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, భూతరాజు దశరథ, కారింగు రామ్మూర్తి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, భూతరాజు శ్రీకాంత్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి పాల్గొన్నారు.

విద్యార్థులకు డీఈఓ సన్మానం



నార్కట్‌పల్లి : గోపికను సన్మానిస్తున్న డీఈఓ

నార్కట్‌పల్లి : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 10 జీపీఏ వచ్చిన ముగ్గురు విద్యార్థులను డీఈఓ భిక్షపతి గురువారం సన్మానించారు. మండల కేంద్రంలోని చేతన హైస్కూల్‌లో పదో తరగతి చదువుకున్న నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన బొబ్బలి గోపిక, బివెల్లంల గ్రామానికి చెందిన శ్రీరామోజు శ్రీజశ్రీ,, ఎస్‌పీఆర్ పాఠశాలలో చదువుకున్న తిరుమలగిరి గ్రామానికి సీహెచ్ అనుషలను నార్కట్‌పల్లిలో డీఈఓ సన్మానించారు. కార్యక్రమంలో పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, కోన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బలి యాదిగిరి ఉన్నారు.

శాలిగౌరారం: ఎస్సెస్సీ ఫలితాల్లో మండలంలో 10 జీపీఏ సాధించి పెర్కకొండారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎన్.ప్రవళిక, ఎస్.సాయి గణేశ్‌ను డీఈఓ భిక్షపతి గురువారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో మెమొంటోలు అందజేసి సత్కరించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదులును శాలువాతో సన్మానించారు.

అధ్వానంగా లింక్ రోడ్డు

- దూరభారంతో ప్రజల అవస్థలు
- తొండల్‌వాయి–శాపల్లి రోడ్డును అభివృద్ధి చేయాలని వేడుకోలు



తొండల్‌వాయి - శాపల్లి రోడ్డు

నార్కట్‌పల్లి : ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లేందుకు లింక్ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయి. లింక్ రోడ్ల ద్వారా వెళ్తే దూరభారం తగ్గుతుంది. అయితే నార్కట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గుంతలు తేలి నడవడానికి కూడా వీల్లేకుండా ఉన్నాయి. నార్కట్‌పల్లి–అమ్మనబోలు మార్గంలో భాగంగా శాపల్లి గ్రామస్తులు మండల కేంద్రానికి రావాలంటే జువ్విగూడెం మీదుగా ప్రయాణిస్తుంటారు. జువ్విగూడెం నుంచి శాపల్లికి 8 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. గతంలో తొండల్‌వాయి నుంచి శాపల్లికి లింక్ రోడ్ ఉండేది. ప్రస్తుతం లింక్ రోడ్డు శిథిలావస్థకు చేరడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, లింక్ రోడ్డును అభివృద్ధి చేసినట్లయితే నుంచి శాపల్లి నుంచి తొండల్‌వాయి 4 కిలోమీటర్ల మాత్రమే ప్రయాణించాల్సి ఉంటుంది.

బస్సు సౌకర్యం కూడా కరువు

శాపల్లి గ్రామం నుంచి ఆటోలు కూడా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శాపల్లి నుంచి నార్కట్‌పల్లికి 14 కిలోమీటర్లు ఉంటుంది. బస్సు సౌకర్యం కూడా లేదు. లింక్ రోడ్డును అభివృద్ధి చేసినట్లయితే 4 కిలోమీటర్లు దూరం తగ్గుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ప్రజాప్రతినిధులు, పాలకులు స్పందించి లింక్ రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డును అభివృద్ధి చేయాలి



పూర్వ కాలం నుంచి తొండల్‌వాయి నుంచి శాపల్లికి రోడ్డు ఉంది. ప్రస్తుతం ఈ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. నార్కట్‌పల్లికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి వస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులకు పరిశీలించి రోడ్డు అభివృద్ధి చేయాలి.

– జాల రాములు రైతు, శాపల్లి

రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉండేది



నార్కట్‌పల్లి నుంచి శాపల్లి గ్రామానికి వచ్చే వ్యవసాయదారులకు ఈరోడ్డు ఎంతో ఉపయోగంగా ఉండేది. ఈ రోడ్డు మీదుగా గతంలో ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు పోయేవి. రోడ్డు బాగాలేకపోవడంతో కాలినడకన వెళ్తున్నాం. రోడ్డు బాగుచేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు.

– నిమ్మనగోటి వెంకన్న, శాపల్లి

నిధులు మంజూరు చేయాలి



లింక్ రోడ్డును అభివృద్ధి చేస్తే శాపల్లి, నక్కలపల్లి, పల్లెపలహడ్ గ్రామాలకు నార్కట్‌పల్లి వెళ్లేందుకు తక్కువ దూరం ఉంటుంది. రోడ్డును పట్టించుకోకపోవడంతో ఆక్రమణకు గురవుతోంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్డును అభివృద్ధి చేసి ప్రజలు, రైతుల అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి.

– సిద్దగోని స్వామి, మాజీ సర్పంచ్

రోడ్డు విస్తరణకు రూ.13 కోట్లతో ప్రతిపాదనలు

సాక్షి ఎఫెక్ట్..

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల నుంచి మండలాపురం రోడ్డులో లోలెవల్ కాజ్‌వే ఉంది. ఈ కాజ్‌వే ఎగువన కాకతీయులు నాటి రాసముద్ర చెరువు ఉంది. అధిక వర్షాలు వచ్చినప్పుడు ఈ చెరువు దిగువకు అలుగు పోస్తుంది. దీంతో చందుపట్ల గ్రామ ప్రజలతో పాటు కందిమళ్ల వారిగూడెం, పాదువారిగూడెం, మండలాపురం, యల్లమ్మగూడెం, చెర్కుపల్లి, బండపాలెం, ఇనుపాములు గ్రామాలకు ఈదారి గుండా రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ విషయమై గత నెల 22న సాక్షి దినపత్రికలో 'వంతెన లేక ప్రయాణికుల అవస్థలు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఎమ్మెల్యే వేముల వీరేశం, అధికారులు స్పందించారు. ఎమ్మెల్యే సూచన మేరకు పంచాయతీరాజ్ అధికారులు చందుపట్ల గ్రామానికి వెళ్లే దారిలో వంతెన నిర్మాణానికి చందుపట్ల -మండలాపురం రోడ్డు విస్తరణ కోసం రూ.13 కోట్లు అంచన వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. తాత్కాలిక పనులు చేపట్టడం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు ప్రతిపాదనలు చేశారు. అదేవిధంగా పంచాయతీ రాజ్ ఆధీనంలో ఉన్న ఈరోడ్డును ఆర్అండ్ బీకి కేటాయించాలని ఎమ్మెల్యే వీరేశం ప్రతిపాదించారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం



కొనసాగుతున్న పనులు

శాలిగౌరారం: మండలంలో సింగిల్ రోడ్డుగా ఉన్న శాలిగౌరారం–గురుజాల ఆర్అండ్‌బీ రోడ్డు రూ.5 కోట్ల వ్యయంతో శాలిగౌరారం బస్టాప్ నుంచి రామగిరి శివారు వరకు 21 కిలోమీటర్లు డబుల్ రోడ్డుగా అభివృద్ధి చెందనుంది. రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభం కాగా శాలిగౌరారం బస్టాప్ సమీపంలో ఉన్న సింగిల్ రోడ్డుగా ఉన్న లోలెవల్ పైపుబ్రిడ్జి తొలగింపు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఇక్కడ ఉన్న పైపుబ్రిడ్జిని పూర్తిగా తొలగించి డబుల్ రోడ్డు బాక్స్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. అదేవిధంగా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా లోలెవల్ పైపు బ్రిడ్జి పక్కన ఉన్న పంట పొలాల మీదుగా డైవర్షన్ రోడ్డును వేసి వాహనాలను దారి మళ్లించారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

శాలిగౌరారం: మేతకోసం వెళ్లిన ఎద్దు విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. ఈ సంఘటన మండలంలోని వంగమర్తి గ్రామంలో గురువారం జరిగింది. వివరాలు..వంగమర్తి గ్రామంలోని బెల్లి అంజయ్యకు చెందిన ఎద్దు గ్రామ సమీపంలోని పంటపొలాల్లో మేతకు వెళ్లింది. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. ఎద్దు విలువ సుమారు రూ.60 వేలకు పైగా ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

బండారు వెంకటమ్మకు నివాళి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ బండారు ప్రసాద్ తల్లి బండారు వెంకటమ్మ దశదినకర్మ గురువారం నల్లగొండలో నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి హాజరై వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస గౌడ్, నూకల నర్సింహారెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పోతెపాక సాంబయ్య, పిల్లి రామరాజుయాదవ్, పలువురు కౌన్సిలర్లు, న్యాయవాదులు, డాక్టర్లు హాజరై నివాళులర్పించారు.



వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, తదితరులు

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి

- నల్లగొండ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చేవేళ్ల మహేందర్ అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నమో యువమోర్చా సమ్మేళనంలో వారు మాట్లాడారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం, నోటిఫికేషన్లు ఇస్తాం, ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని యువతను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని ఆరోపించారు. ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటీ పూర్తి చేయలేదని, ఇలాంటి అసమర్థ కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మోదీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పిల్లి రామరాజు, చాడ శ్రీనివాస్‌రెడ్డి, చామల పవన్‌రెడ్డి, నీలకంఠం పాండు, శ్రీలతరెడ్డి, లాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు మోదీ దృష్టికి తీసుకుపోతా

న్యాయవాదుల సమస్యలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని నల్లగొండ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులందరూ బీజేపీకి ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి, లింగయ్యగౌడ్, నూకల నరసింహారెడ్డి, మాలె వెంకట్‌రెడ్డి, పీవీ. శ్యాంసుందర్ రావు, గాలి శ్రీనివాస్, గుండాల నరేష్, చుక్కల నాగరాజు, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నల్లగొండ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్ పిల్లి రామరాజుయాదవ్ కోరారు. గురువారం నల్లగొండ పట్టణంలోని శేషమ్మగూడెం, పాతపల్లె, కేశరాజుపల్లిలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మోదీని మూడోసారి ప్రధాన మంత్రిని చేసేందుకు ప్రజలు బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు క్రాంతియాదవ్, జానపాటి శ్రీనివాస్, జానేష్, శ్రీను, కత్తుల లింగస్వామి, బంగారి యాదవ్ పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుపొంది కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి గురువారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై బీఆర్ఎస్, బీజేపీలకు రాజీనామాలు చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో కుంభం యాదగిరిరెడ్డి, యంపల్ల శ్రీనివాసులు, సింగపంగ ముత్తయ్య, రావుల గోపాల్, దయ్యాల స్వామి, సింగపంగ నర్సింహ, నాంపల్లి రాజు, మట్టిపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల పరిశీలకుడు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ

నల్లగొండ: లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకుడు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పీఓ, ఏపీఓలకు నిర్వహిస్తున్న రెండో విడత శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెండర్ ఓటు, చాలెంజ్ ఓట్లు, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారు, పోలింగ్ సమయం పెంపు తదితర అంశాలపై వారితో చర్చించారు. ఆయన వెంట కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ ఉన్నారు.

'చామల' గెలుపునకు కృషి చేయాలి



మర్రిగూడ : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మర్రిగూడ: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని రాంరెడ్డిపల్లి, మర్రిగూడ, యరగండ్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, బీమనగోని యాదయ్య, రావుల రాములుగౌడ్, నక్క కిరణ్, సిరిపంగి శ్రీనివాస్, అయితగోని ఉపేందర్, కొండా మహేందర్, ముత్యాలు, నరసింహ, రవీందర్, వెంకటేష్, రవి, లపంగి రాములు పాల్గొన్నారు.

చామల గెలుపు ఖాయం

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకుడు కొమ్మనబోయిన సైదులుయాదవ్ అన్నారు. గురువారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన వెంట దాసరి సంజయ్, శివ కుమార్, వెంకటేష్, భరత్, శ్రవణ్ ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం నకిరేకల్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తిప్పర్తి రోడ్, మెయిన్ రోడ్డు వెంట వ్యాపార దుకాణాల వద్దకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దైద రవీందర్, బచ్చుపల్లి గంగాధర్‌రావు, గాజుల సుకన్యశ్రీనివాస్, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, మంగినపల్లి రాజు, యాసారం వెంకన్న తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలు, మహిళలు, వృద్ధులకు కలిసి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, ఎండీ.యాసుఫ్‌జానీ, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, నకిరెకంటి మంగమ్మ, బీరం జాన్‌రెడ్డి, అక్కినపల్లి నాగయ్య, మట్టి సాల్మన్, బయ్య ముత్తమ్మ, ఎ.వెంకట్‌గౌడ్, బి.రవి, డి.సంపత్, జటంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నకిరేకల్ : పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో ఏశబోయిన కొమరయ్య, పగిళ్ల వెంకన్న, మండల వెంకన్న, బద్దుల మల్లేశం, ఎల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏశబోయిన యాదయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన తిరుగుడు నరేష్, రవి, కోమనబోయిన సతీష్, లింగస్వామి, నీరుడు స్వామితో పాటు మరో 20 మంది మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోమనబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జీడిమట్ల చలపతిరెడ్డి, దాసరి శివరాజ్, తిరుగుడు మహాలింగం, మడుగుల యాదగిరిరావు, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మునుగోడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు సకాలంలో రైతు బంధుతో ఇతర సంక్షేమ పథకాలు అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ రైతులకు రైతుబంధు ఇవ్వకపోగా సకాలంలో కల్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చండూరు మండల కేంద్రంలో నిర్వహించే హరీష్‌రావు రోడ్‌షోకు కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మునుగోడు మండల ఇన్‌చార్జ్ వెంకటనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్‌కుమార్, ఐతగోని విజయ్‌గౌడ్, ఈద శరత్‌బాబు, పోలగోని సైదులుగౌడ్, మందుల సత్యం, పూల వెంకన్న, శ్రీను, స్వామి, బాలరాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు మారే అభ్యర్థులను ఓడించాలి



గట్టుప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

చండూరు(గట్టుప్పల్): రోజుకో పార్టీ మారే అభ్యర్థులను ఓడించాలని, ధన బలంతో జరుగుతున్న ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఓటర్లను కోరారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదల పక్షాన పార్లమెంటులో హక్కుల కోసం పోరాడే నాయకుడిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొండ వెంకన్న, కర్నాటి సుధాకర్, బొల్లు రవికుమార్, సత్యనారాయణ, చాపల మారయ్య, కర్నాటి తుకారం పెదగాని నరసింహ, పసుపుల చెన్నయ్య, కక్కునూరు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

చిట్యాల: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ వనిపాకల, చిన్నకాపర్తి గ్రామాల్లో గురువారం సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వనిపాకలలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణజ్యోతి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్ ప్రచారం చేశారు. చిన్నకాపర్తి గ్రామంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ సత్తయ్య, పాపయ్య, షాబుద్దిన్, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, వీరమల్ల చంద్రయ్య, బొమ్మగాని సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారు

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ : సుందరయ్యనగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ నకిరేకల్ పట్టణంలోని 1,2 వార్డుల్లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చాక ప్రజలు కరువుతో సతమతమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమలలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, రాచకొండ సునీల్, రాచకొండ వెంకన్నగౌడ్, యానాల లింగారెడ్డి, దైద పరమేషం, రావిరాల మల్లయ్య, గుర్రం గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా



వేదికపై ప్రజాప్రతినిధులు, అధికారులు

మర్రిగూడ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశంలో గురువారం ఇన్‌చార్జ్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేని కారణంగా వాయిదా పడింది. ఉదయం 11గంటలకు ప్రారంభమైన సమావేశానికి ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో 12 గంటల వరకు వేచి చూశారు. అయినప్పటికీ కేవలం నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్ మాత్రమే హాజరయ్యారు. కోరం లేనందున సమావేశాన్ని శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ జి.చినమునయ్య తెలిపారు. జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ యాకుబ్ అలీ, సూపరింటెండెంట్ యాకుబ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏఓ హేమలత, వైద్యులు దీపక్, విద్యుత్ ఏఈ రాజేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మిర్యాల పద్మ, ముమ్మడి యశోద హాజరయ్యారు.

సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని ఇన్‌చార్జ్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడారు. ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు గైర్హాజరైతే గ్రామాల్లోని సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోందని, ఎంపీటీసీలే ముఖ్య భూమిక పోషించే సమయమన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి చొరవ చూపాలని కోరారు. శుక్రవారం జరిగే చివరి సర్వసభ్య సమావేశానికి పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, చెరుకు శ్రీరాములుగౌడ్, సిలివేరు రఘు, వట్టికోటి శేఖర్, పోలె సైదులు, సుంకరి మల్లేష్ ఉన్నారు.

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

మర్రిగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీని గెలిపిస్తేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, పందుల రాములుగౌడ్, వేనేపల్లి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు సిలివేరు వెంకటేశ్, మండల కార్యదర్శి గ్యార రామలింగం తదితరులు పాల్గొన్నారు.